**International Biodiversity conference 2012 15th Day on 15th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో పదిహేనవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

With negotiations continuing to break the impasse between developed and developing countries at the ongoing COP 11 on the key issue of resource mobilisation to achieve biodiversity conservation targets by 2020, India on Monday expressed confidence that a consensus would be reached before the convention concludes on October 19 to send a strong political message across the globe.

While the developed nations sought fixing of robust baselines and reporting frameworks, the developing countries wanted setting of targets for achieving the Strategic Plan for Biodiversity and Aichi Targets by 2020. The differences in the Working Group-2 led to the setting up of a contact group to hammer out a solution.

Fielding a volley of questions at a press conference, M.F. Farooqui, Special Secretary, Ministry of Environment and Forests, indicated that all the 193 participating countries in the prestigious event were veering round to the view of having interim targets initially and developing a roadmap for the future. The discussions were moving forward in the right spirit with both sides willing to listen to each other.

Declining to indicate a figure on the resources to be mobilised, he said on the financial resources it was not important to look for numbers but the approach. He said biodiversity was omnipresent and nobody scientifically knew the extent of biodiversity. This was the challenge for achieving the Aichi targets.

He said significant progress had been made in the first week and four documents, including those on biofuels and incentive measures, were adopted. The three-day, high-level segment talks beginning Tuesday were expected to provide political impetus to the negotiations, he added.

He said that India was spending Rs. 11,000 crore annually on various biodiversity-related activities and more than 90 per of that was met from domestic resources.

Braulio Dias, Executive Secretary, Convention on Biological Diversity, said “we are looking forward to very good results coming out from here.”

Hyderabad has notched a ‘respectable’ score of 36 out of 92 in the City Biodiversity Index brought out by the Greater Hyderabad Municipal Corporation (GHMC) using Convention on Biological Diversity-endorsed user manual.

Indicators relating to native biodiversity of plants, birds, butterflies, reptiles, freshwater fishes and protected natural areas contributed a score of 15, while those on ecosystem services provided a score of four. A score of 17 was achieved on indicators relating to governance and management of biodiversity.

Chief Minister N. Kiran Kumar Reddy released the index during the inaugural session of the two-day ‘Cities for Life’- City and Sub-national Biodiversity Summit here on Monday. More than 400 delegates from over 90 cities, including 23 mayors from abroad are attending the summit.

Mr. Reddy called for proactive actions by sub-national and local governments to achieve national, regional and global targets of biodiversity conservation. “Coordination between different levels of governments is important to achieve national goals as well as international commitment under Convention on Biological Diversity,” he said.

As a pioneer to have implemented the Biological Diversity Act of 2002, he said a State Biodiversity Board was established in 2006. Besides framing Biological Diversity Rules, he said over 590 Biodiversity Management Committees have been constituted. The State Biodiversity Board has identified Tirumala Hills and four other areas as biodiversity heritage sites.

Mayor Mohammad Majid Hussain said the summit would provide a unique opportunity to share experiences and tools, consult experts and strengthen multi-level cooperation to implement the CBD with a view to enhancing management of biodiversity and safeguarding the ecosystem services upon which communities so heavily depend. He said the GHMC was making concerted efforts to preserve biodiversity and ecosystems. Greater Hyderabad was among handful of cities that could boast of having a (KBR) National Park in the heart of the city. Endemic flora of Hyderabad could be found in the park with several species of mammals, over 130 species of birds, 30 species of reptiles and 30 species of butterflies.

CBD executive secretaryBraulio Dias, Municipal Administration Minister M. Maheedhar Reddy, Mayor of Joondalup (Australia), Troy Pickard and T. Chatterjee, Secretary, Ministry of Environment and Forests spoke.

నగరంలో జరుగుతున్న జీవ వైవిధ్య సదస్సులో జీహెచ్ఎంసీకి అరుదైన ఘనత సాధించింది. ప్రపంచంలో జీవ వైవిధ్య సూచికలు రూపొందించుకున్న 15వ నగరంగా చరిత్ర సృష్టించింది. దేశంలో తొలి వైవిధ్య సూచిన సాధించిన నగరంగా రికార్డుల్లోకి ఎక్కింది. జీవ వైవిధ్య సదస్సులో భాగంగా 'సిటీస్ ఫర్ లైఫ్'లో గ్రేటర్ జీవ వైవిధ్య సూచికను సోమవారం విడుదల చేసింది. సూచికను రూపొందించడానికి జీహెచ్ఎంసీ భారీ కసరత్తు చేసింది. గతంలో జీవ వైవిధ్యంపై పని చేసిన వివిధ సంస్థలు, ఎన్‌జీవోలు, నిపుణుల నుంచి సమాచారాన్ని రాబట్టడంతో పాటూ వివిధ విభాగాల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించారు. అయి తే ఈ సూచిక ప్రాథమికమైనదని దీని ఆధారంగా రెండేళ్లలో పూర్తి స్థాయి సూచికను రూపొందిస్తామని గ్రేటర్ కమిషనర్ ఎంటీ కృష్ణబాబు అన్నారు. సూచికలో గ్రేటర్‌కు 36 పాయింట్లు దక్కాయి. వాస్తవానికి జీవ వైవిధ్య నగరం అంటే కనీసం 60 పాయింట్లు ఉండాలని గరిష్ఠ స్థాయి 92 పాయింట్లని కృష్ణబాబు వివరించారు.

**జీవ వైవిధ్య సూచిక**

సహజంగా ఉన్న జీవ వైవిధ్యానికి సంబంధించిన 10 అంశాలు, పర్యావరణానికి సంబంధించిన4 అంశాలు, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే క్రమంలో ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన 9 అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. ఈ విధంగా మూడు ప్రధాన విభాగాల్లోని 23 అంశాలను పరిగణలోకి తీసుకుని నగర జీవవైవిధ్య సూచికను లెక్కిస్తారు. ఇందులో 92 పాయింట్లు వస్తే జీవ వైవిధ్య పరంగా ఆ నగరం పూర్తి స్థాయిలో మెరుగైన పరిస్థితిలో ఉన్నట్టు లెక్క. కనీసం 60 పాయింట్లు వస్తే జీవ వైవిధ్యం కాస్త నయం అని భావించవచ్చు. ప్రపంచం మొత్తం మీద జీవవైవిధ్య ఇండెక్స్ రూపొందించుకున్న నగరాల్లో బ్రస్సెల్స్‌కు మాత్రమే అత్యధికంగా 55 పాయింట్లు లభించాయి. కాగా దేశంలోనే తొలిసారిగా జీహెచ్ఎంసీలో లెక్కించిన జీవ వైవిధ్య సూచికలో

36 పాయింట్లు దక్కాయి.

**ఇదీ నగర వైవిధ్య చరిత్ర ..**

నగరానికి 250 కోట్ల ఏళ్ల చరిత్ర ఉంది.

దక్షిణ తెలంగాణ అగ్రో వాతావరణ జోన్‌లోకి నగరం వస్తుంది.

1. 1600 హెక్టార్ల విస్తీర్ణంలో 900 ప్రదేశాల్లో రాతి సంపద ఉంది.

2. 2000 హెక్టార్ల విస్తీర్ణంలో 1350 చెరువులు, కుంటలు ఉన్నాయి.

3. నగరంలో 24 కి.మీ మేర మూసీ నది ప్రవహిస్తోంది. దీనికి అదనంగా హుస్సేన్‌సాగర్ 1600 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.

4. 2200 హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ భూములు ఉన్నాయి. జూపార్కులు, బొటానికల్ గార్డెన్, నేషనల్ పార్కులు ఉన్నాయి. వాటికి అదనంగా పట్టణంలో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏలు ఏర్పాటు చేసిన పార్కులు, కాలనీ పార్కులు కలిసి ఈ విస్తీర్ణం ఉంది.

5. నగరంలో భూ బ్యాంకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం, సెంట్రల్ వర్సిటీ, డీఆర్‌డీవో, ఏఆర్‌సీఏ, మిథానీ, ఎన్‌ఐఆర్‌డీ, ఇక్రిసాట్, బీహెచ్‌ఈఎల్‌లు ఉన్నాయి.

6. జీవ వైవిధ్యంలో కీలకమైన ఔషద మొక్కలు ఉన్నాయి. 400 కుటుంబాలకు చెందిన 600 జాతుల ఔషద గుణాలున్న మొక్కలున్నాయి.

7. నగరంలో ఎకోలాజికల్లీ నెట్‌వర్క్ ఏరియా 354.32 హెక్టార్లు

**సీవోపీ 12 నాటికి 50 పాయింట్లు సాధిస్తాం...-గ్రేటర్ కమిషనర్ ఎంటీ కృష్ణబాబు**

రెండేళ్లలో జీవ వైవిధ్య సూచికను 36 పాయింట్ల నుంచి 50 పాయింట్లకు తీసుకుని వెల్లడానికి టార్గెట్ నిర్ణయించుకున్నాం. సీవోపీ 12లో నగరం మరింత మెరుగైన స్థితికి చేరుకుంటుందని ఆశిస్తున్నాం. దీని కోసం నగరంలో జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టనున్నాం. దీనికి పాలక వర్గం ప్రధానంగా సహకరించనుంది. మూసీ సుందరీకరణ, 176 చెరువుల పరిరక్షణ, మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణలో స్థానికుల భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నాం. దీని కోసం పక్కా ప్రణాళికలు రూపొందించాం. ఇప్పటి వరకూ దేశంలో ఏ నగరంలోనూ జీవ వైవిధ్య సూచిక లేదు. ఇదే మొట్టమొదటి సూచిక.

జీవ వైవిధ్య సూచికలో 92 పాయింట్లు సాధించడం ఒక్కసారిగా ఎవరికీ సాధ్యం కాదు. బ్రెజిల్ నగరం 55 పాయింట్లు సాధించిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలాగే దశవారీగా నగరంలో పర్యావరణ పరంగా మెరుగైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గ్రేటర్ బడ్జెట్‌లో ఇప్పటి వరకూ జీవ వైవిధ్యంపై 3.5 శాతం మాత్రమే ఖర్చు పెడుతూ వచ్చాం. ఇకపై దీన్ని 10 శాతం వరకూ పెంచాలని నిర్ణయించుకున్నాం. మరో వైపు వచ్చే మూడు నాలుగేళ్లలో మూసీ నదీతీరాభివృద్ధి ప్రాజెక్టు కోసం రూ.1400 కోట్ల వరకూ ఖర్చు పెట్టనున్నాం. దీనికి కేంద్ర ప్రభుత్వం తమ వంతుగా సహాయసహకారాలు అందించనుంది. నగరంలో ఉన్న వేర్వేరు సంస్థల నుంచి, సొసైటీల నుంచి, నిపుణుల నుంచి జీహెచ్ఎంసీ సమాచారాన్ని సేకరించి ఇండెక్స్‌ను రూపొందించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారాన్ని మాత్రమే మేం సేకరించాం. దాని ఆధారంగా మరింత సమాచారాన్ని సేకరించి అందుబాటులోని సమాచారంతో క్రోడీకరిస్తాం. మొత్తం పనికి రెండేళ్ల సమయం పడుతుందని భావిస్తున్నాం.